www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 5 డిసెంబర్ 2024
5
అన్నమయ్య



104 ఉద్యోగులపై ఎస్మా దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్: వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని 104 సేవలను ఎస్మా పరిధిలోకి తీసుకువస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. అప్రజాస్వామికంగా ఇచ్చిన ఎస్మా ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగులు గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నారన్నారు. అరబిందో యాజమాన్యం అనుసరించిన ఉద్యోగ వ్యతిరేక విధానాల వలన వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారని అయినా అవి ఇంకా పరిష్కారం కాలేదని అన్నారు. వేతనాల బకాయిలు, పెండింగ్ బిల్లులు, మూడు సంవత్సరాల ఇంక్రిమెంట్లు, పిఎఫ్ యాజమాన్య వాటా చెల్లించాలన్నారు. స్లాబ్ ప్రకారం వేతనాలు చెల్లించాలనే న్యాయమైన కోర్కెలు కోసం ఉద్యోగులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్నారని వివరించారు. ఉద్యోగుల కోర్కెలు తీర్చకపోగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగిస్తాననిప్రకటించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్మా ఉత్తర్వులు ఎత్తివేసి, ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కంచక పోగా బెదిరింపులకు పాల్పడిన వైసిపికి ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో గమనించాలన్నారు.

ఎడతెగని 'అపార్' కష్టాలు

- 26 శాతం పెండింగ్‌పై ఆగ్రహం
- 829 మంది హెచ్‌ఎంలకు నోటీసులు
- డిఇఒ తీరుపై సర్వత్రా విమర్శలు

అపార్‌కు అప్‌లోడ్ కష్టాలు ఎడతెగడం లేదు. ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ప్రవేశపెట్టిన అపార్ యాప్‌లో విద్యార్థుల వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రవేశ పెట్టింది. జిల్లాలోని విద్యార్థుల పేర్లు, తల్లిదండ్రుల పేర్లు, ఆధార్, రేషన్‌కార్డులు, బర్త్ సర్టిఫికెట్లలో తప్పులు లేకుండా సరిచేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంది. అపార్, ఎకనమిక్, జనరల్ ప్రొఫైల్స్ అప్‌లోడ్ బాధ్యతల్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు అప్పగించింది. మూడు నెలలుగా అపార్ లక్ష్యాలను అందుకోలేదనే ఉద్దేశంతో డిఇఒ సమగ్ర సిబ్బంది జీతాలను నిలిపేయడం దగ్గర నుంచి తాజాగా బుధవారం రాత్రి 829 మంది ప్రధానపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం వరకు చర్చనీయాంశంగా మారింది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా విద్యాశాఖకు అపార్ కష్టాలు తప్పడం లేదు. జిల్లాలో 36 మండలాల ఎంఇఒ కార్యాలయాల పరిధిలోని 3,038 స్కూళ్లు ఉన్నాయి. సుమారు 3.40 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. వీరి వివరాలను అపార్‌తో సహా ఎకమిక్ ప్రొఫైల్స్, జనరల్ ప్రొఫైల్స్ అప్‌లోడ్ చేయాల్సిన బాధ్యతల్ని ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అప్పగించింది. మూడు నెలలుగా సదరు ప్రధానోపాధ్యాయులు అపార్, ఎపి, జిపి అప్‌లోడ్ పనుల్లో నిమగ్నమయ్యారు. మూడు నెలల్లో 74.84 శాతం అప్‌లోడ్ చేశారు. మిగిలిన 26 శాతాన్ని అపార్ అప్‌లోడ్ చేయడంలో వెనుకబడ్డారనే కారణంతో బుధవారం రాత్రి 829 మంది ప్రధానోపాధ్యా యులకు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. అపార్, ఇపి, ఎపి అప్‌లోడ్ పూర్తి చేయడంలో వెనుకబాటుతనానికి కారణాలు ఏమిటని ఆరా తీస్తే బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డుల్లో పిల్లల, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీలకు పొంతన లేకపోవడమే కారణమని తెలుస్తోంది. ఇటువంటి తరహా విద్యార్థుల వివరాలను సరిచూసుకుని అప్‌లోడ్ చేయాల్సి ఉంది. పలువురు విద్యార్థుల బర్త్‌సర్టిఫికెట్స్, ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డుల్లోని పేర్లు, పుట్టిన తేదీల్లో తేడాలు ఉండడం, మరికొందరు విద్యార్థులు తల్లి దండ్రులు వలసలు రావడం, మరికొందరు తల్లిదండ్రులు బతుకు దెరువు నిమిత్తం గల్ఫ్‌దేశాల్లో ఉండడంతో ఆధార్‌కార్డులు, బర్త్ సర్టి ఫికెట్లు అందుబాటులో లేకపోవడం, కొత్త సర్టిఫికెట్ల మంజూరు కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగడానికి నెలల తరబడి సమయం తీసుకోవడం కనిపిస్తోంది. కొంతమంది వలసలు వచ్చిన తల్లిదండ్రులు అపార్ అప్‌లోడ్ ప్రక్రియకు ప్రాధాన్యత ఇవ్వకపో వడం కూడా వెనుకబాటుతనానికి కారణమని తెలుస్తోంది. జిల్లా విద్యాశాఖాధికారి అపార్ అప్ లోడ్ లక్ష్యాల్లో వెనుకబడ్డారనే కారణంతో గత అక్టోబర్, నవంబర్ మాసాలకు సంబంధించిన ఎస్ఎస్ఎ సిబ్బంది జీతాలను నిలిపేయ డం, తాజాగా 829 మంది ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం ఉపాధ్యాయ సంఘాల నుంచి విమర్శలకు ఆస్కారం కలిగిస్తోంది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కడప జిల్లా 74 శాతం అప్‌లోడ్ లక్ష్యంతో 12, 13 స్థానాల్లో, జోన్ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. మెరుగైన స్థానాల్లో జిల్లా నిలిచినప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులతో సంబంధం లేకుండా ఎస్ఎస్ఎ సిబ్బంది మొదలుకుని ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడిని తీవ్రతరం చేయడం, బెదిరింపులతో పని చేయించుకోవాలని చూడడం తగదనే వాదన వినిపిస్తోంది.

లక్ష్యాన్ని అందుకోవాలనే నోటీసులు

అపార్ లక్ష్యాన్ని అందుకోవాలనే ఉద్దేశంతోనే నోటీసులు జారీ చేశాం. మూడు నెలలుగా ప్రోగ్రెస్ కనిపించింది. స్టాగ్నేషన్ పాయింట్ రావడంతో పనులు వేగవంతం చేయడంలో భాగంగానే నోటీసులు జారీ చేయడమైంది.

- యు.మీనాక్షి, డిఇఒ, కడప.

షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలి

జిల్లాలోని 829 మంది ప్రధానోపాధ్యాయులకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలి. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఒత్తిడిని తీవ్రతరం చేయడం తగదు.

- పి.మహేష్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కడప.

బెదిరింపు ధోరణి సరికాదు

ఉపాధ్యాయులపై బెదిరింపు ధోరణితో వ్యవహరించడం సరికాదు. వివిధ రకాల యాప్‌లతో సతమతమవుతున్నారు. చిన్న, చిన్న కారణాలతో షోకాజ్ నోటీసులు జారీ చేయడం తగదు.

- పి.రమణారెడ్డి, ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, కడప.

నోటీసులు జారీ చేయడం తగదు

జిల్లాలోని 829 మంది ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం తగదు. క్షేత్రస్థాయిలో విద్యార్థుల ఆధార్, బర్త్ సర్టిఫికెట్లలోని లోపాల కారణంగానే వెనుకబాటుతనం కనిపిస్తోంది.

- ఎం.వెంకటశివారెడ్డి, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి, కడప.

నోటీసులు ఇవ్వడం సరికాదు

ఏకపక్షంగా ప్రధానోపాధ్యాయులకు డిఇఒ నోటీసులు ఇవ్వడం సరికాదు. వెంటనే ఉపసంహరించుకోవాలి. లేకపోతే ధర్నా చేయాల్సి వస్తుంది.

- లెక్కల జమాల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు, ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం.



డిఇఒ కార్యాలయం ఎదుట వర్షంలో నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

షోకాజ్ నోటీసుల జారీలో డిఇఒ వైఖరి సరికాదు

- నిరసనలో యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్ : అపార్ పూర్తి చేయలేదనే కారణంగా జిల్లాలోని వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న 829 మంది ఉపాధ్యాయులకు డిఇఒ షోకాజ్ నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు అన్నారు. ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం డిఇఒ కార్యాలయం వద్ద వర్షంలో గొడుగులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వివరాలను సేకరించేందుకు ప్రభుత్వం అపార్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. విద్యార్థుల జనన తేదీ పాఠశాల రికార్డులకు, విద్యార్థి జనన ధ్రువీకరణ పత్రాలకు సరిపోకపోవడం, ఇతర జిల్లాల నుంచి మరో ప్రాంతానికి వచ్చి వలస వచ్చిన విద్యార్థుల వివరాలు సక్రమంగా అందుబాటులో లేకపోవడం మూలాన అపార్ నమోదులో కొంతమేరకు జాప్యం మవుతుందని చెప్పారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారని పేర్కొన్నారు. షోకాజు నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహమ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, సి.వి.రమణ, నాయకులు బత్తుల చంద్రశేఖర్, జి.గోపీనాథ్, వై.రామ కేశవ, ఎం.బాబు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని కలెక్టర్ చామకూరి శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం రెవెన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి తహశీల్దార్లు, ఎంపిడిఒలు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో రెవెన్యూ సదస్సులు, పల్లె పండుగ పనులు, నీటి పన్ను తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ నెల 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 40 రోజుల్లోగా విచారణకు వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు జారీ చేసేందుకుప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఫ్రీ హోల్డ్ లాండ్స్ జిఒ ప్రకారంగా అనుమతించిన పట్టాలపై ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని, భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఒక రెవెన్యూ గ్రామంలో రెండు గ్రామపంచాయతీలు ఉంటే రెండు సభలను నిర్వహించేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని ప్రత్యేక నోడల్ అధికారిగా నియమించామని ఈ నోడల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలతో సమన్వయం చేసుకొని రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ సదస్సు జరగబోయే గ్రామంలో టామ్ టామ్, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. ఏ రోజు ఏ గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించబోతారో ముందుగా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని పత్రికా ప్రకటన ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. రెవెన్యూ సదస్సు జరిగే చోట షామియానా, నీటి వసతి, కంప్యూటర్లు, ప్రింటర్లు లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమాలపై సమీక్షిస్తూ కొన్ని మండలాలలో పూర్తికాని పనులను ఎంపిడిఒలు త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలపై ఆయన అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. సమావేశంలో జెసి ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఒ మధుసూదనరావు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

- వైవీయూ విసి ఆచార్య కృష్ణారెడ్డి



మాట్లాడుతున్న వైవీయూ విసి ఆచార్య కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రణాళిక బద్ధమైన చదువులతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకుంటారని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం గురుకులం క్యాంపస్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సీనియర్లు తమ జూనియర్‌లకు ఫ్రెషర్స్ పార్టీని బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు నిరంతరం శ్రమిస్తూ వైవీయూ వనరులను వినియోగించుకోవాలన్నారు. క్రమశిక్షణతో మెలగడం, గ్రంథాలయాన్ని వినియోగించుకోవడం, అధ్యాపకుల సలహాలు నిరంతరం అమలు చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం ప్రగతికి మార్గాలన్నారు. ఎంబిఎ విభాగ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా ఉండాలని, ఎలాంటి సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని ఉద్బోధించారు. డీన్ ప్రొఫెసర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ముంగిటకు వస్తాయన్నారు. నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం ఏర్పాటుచేసిన సీనియర్ విద్యార్థులను ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ అమృత్ ప్రసాద్‌రెడ్డి అభినందించారు. కమ్యూనికేషన్, లైఫ్ స్కిల్స్, డిసిప్లెన్స్ వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వైవీయూ ఎంబిఎ విద్యార్థులకు బ్రాండ్ అంబాడిసర్‌లుగా మారాలని సహ ఆచార్యులు డాక్టర్ సరిత విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్యాంపస్‌లో జూనియర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. సీనియర్ విద్యార్థులు నిర్వహించిన మేనేజ్‌మెంట్ గేమ్స్‌లో విజేతలకు విసి ఆచార్య కృష్ణారెడ్డి ఇతర అధ్యాపకులు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి దాదాపు 350 మంది విద్యార్థులు హాజరయ్యారు.

రాయచోటిలో దారుణం

తరగతి గదిలో విద్యార్థుల ఘర్షణ
మందలించిన ఉపాధ్యాయుడిపై దాడి

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా రాయచోటిలో బుధవారం దారుణం చోటుచేసుకుంది. విద్యార్థులు చితకబా ధడంతో ఓ ఉపాధ్యాయుడు మృత్యువాత పడ్డారు. వివరాలలోకి వెళితే... రాయచోటి పరిధి లోని కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అన్నదమ్ములైన ఇద్దరు విద్యార్థులు పుస్తకాల కోసం మధ్య ఘర్షణపడ్డారు. ఘర్షణ పడుతున్న విద్యార్థులను అదే పాఠశాలలో భైతిక శాస్త్రం ఉపాధ్యాయులు ఎజాస్ అహమ్మద్(44) మందలించారు. ఘర్షణను ఆపే ప్రయత్నం చేశారు. తమనే మందలిస్తావా అంటూ క్షణికావేశంలో అన్నదమ్ములైన షేక్‌ఇందాద్, ఉస్మాన్ ఆ ఉపాధ్యాయుడిని చితకబాధారు. ఒక్కసారిగా ఉపాధ్యాయుడిపై పిడిగుద్దులతో ఛాతి, ముఖం మీద కొట్టారు. విద్యార్థులు దాడిలో ఉపాధ్యాయుడి కళ్ళద్దాలు కూడా విరిగిపోయాయి. దాడి చేస్తున్న విద్యార్థులను తోటి విద్యార్థులు అడ్డుకున్నారు. ఛాతిపై బలంగా కొట్టడంతో తరగతి గదిలోనే స్పృహ తప్పి ఉపాధ్యాయుడు కుప్పకూలడు. వెంటనే తోటి ఉపాధ్యాయులు ఆసుపత్రికి తరలించంచారు. మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి చెందిన ఉపాధ్యాయుడి భార్య పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. ఉపాధ్యాయుడి మృతితో రాయచోటిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇలాంటి హృదయ విషాదకర, విచారకరమైన ఈ సంఘటనను ఏ విధంగా అర్థం చేసుకోవాలో ఉపాధ్యాయుల్లో చర్చజరుగుతోంది.



విద్యార్థుల దాడిలో గుండెపోటుకు గురై మృతి చెందిన ఉపాధ్యాయుడు అహమ్మద్

ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులకు టిడిపి నేత పరామర్శ

రాయచోటి పట్టణ పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సి.ఎస్.ఎజాస్ అహమ్మద్ విద్యార్థుల దాడిలో మృతి చెందిన విషయం తెలుసుకున్న నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి ఉపాధ్యాయుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అజియాస్ అహ్మద్ మరణించడం బాధాకరంగా ఉందని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.



ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి కొండయ్య నాయుడు

హద్దు మీరితే కఠిన చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు సంబంధించి మదనపల్లె డివిజన్ లో ఎవరూ హద్దు మీరొద్దని డిఎస్‌పి కొండయ్యనాయుడు పేర్కొన్నారు. పోలీస్ సబ్ డివిజన్ లో ఎలాంటి గొడవలు జరగకుండా రెండు వర్గాలు సంయమనం పాటించాలని డిఎస్‌పి కోరారు. బుధవారం మదనపల్లె డిఎస్‌పి కార్యాలయంలోహిందూ సంఘాల నేతలు, ముస్లిం పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు సంబంధించి మదనపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో రెండువర్గాలు దుందుడుకు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. హద్దు మీరి ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ నిబంధనలు ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మనమందరం అన్నదమ్ముల్లాగా కలిసి ఉన్నామని, ఇప్పుడు కూడా అదే విధంగా ఉండాలని హితవు పలికారు. ఈ సమావేశంలో హిందూ, ముస్లిం సంఘాల నేతలు పాల్గొన్నారు.

డిగ్రీ మూడో సెమిస్టర్ సంస్కృతం పరీక్ష రద్దు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో సెమిస్టర్ పరీక్ష సంస్కృతం ప్రశ్నా పత్రం లీక్ కావడంపై వైవీయూ విసి కె.కృష్ణారెడ్డి స్పందించి సాంస్కృతం పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. జరిగిన ఘటనపై కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిగ్రీ 3వ సెమిస్టర్ పంస్కృతం పరీక్షను అన్నమయ్య జిల్లా పరిధిలో ఒక విద్యార్థి, కడప జిల్లాలో 99 మంది విద్యార్థులు మంగళవారం పరీక్ష రాసారని తెలిపారు. త్వరలో సంస్కృతం పరీక్ష తేదీని ప్రకటిస్తామని తెలిపారు

పేదలకు వరం సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-రాయచోటి

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి సంబేపల్లి మండలానికి చెందిన పి.శేషాద్రిరెడ్డికి రూ.31 వేలు సిఎం సహాయనిధి చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా అందిస్తోందని అన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెంటే ఉంటుందని పేర్కొన్నారు.



సిఎం సహాయనిధి చెక్‌ను అందజేస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి



పోస్టర్లు ఆవిష్కరణ చేస్తున్న కరస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి

'మిట్స్'లో 21 నుంచి జాతీయ స్థాయి కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మిట్స్ అశ్వ 2025-జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ పోస్టర్, ప్రమోషనల్ రీల్‌ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి బుధవారం ఆవిష్కరించారు. ప్రతి ఏటా కళాశాలలో నిర్వహించే ఈ ఫెస్ట్‌లో విద్యార్థులకు వివిధ పోటీలను టెక్నికల్, కల్చరల్, స్పోర్ట్స్ విభాగాలలో నిర్వహిస్తామని అన్నారు. ఫిబ్రవరి 21, 22వ తేదీలలో రెండు రోజుల పాటు ఈ పోటీలను నిర్వహిస్తామని ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. వివరాలు కళాశాల అశ్వ వెబ్ సైట్ www.ashv2k.in లేదా www.mits.ac.inలో పొందుపరిచామని పేర్కొన్నారు. ఈ వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ వివరాలు, పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని తెలిపారు. 6నుంచి రిజిస్ట్రేషన్లు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రతి ఏటా సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని, ఈ సారి కూడా సినీ తారలు పాల్గొంటారని చెప్పారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్ , కళాశాల అశ్వ 2025 కన్వీనర్, వైస్ ప్రిన్సిపల్ కమాల్‌బాషా, కో-కన్వీనర్ ప్రదీప్ కుమార్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ జగన్ మోహన్ రెడ్డి, సుశాంత్, పవన్, వంశీధర్ రెడ్డి, హారిక, హర్షిత పాల్గొన్నారు.

6న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు

ప్రజాశక్తి-రాయచోటి

పూర్వపు కడప జిల్లా లోని విద్యార్థులకు 6న జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు డైట్ కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు డైట్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌బాబు ఒక ప్రకటన పేర్కొన్నారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందరూ ఈ పోటీలలో పాల్గొనవచ్చున్నారు.కేంద్ర, రాష్ట్ర బోర్డులకు అనుబంధ పాఠశాలల విద్యార్థులు మాత్రమే అర్హులున్నారు.గత ఏడాది కళా ఉత్సవ్ విజేతలకు (1వ, 2వ, 3వ స్థానాలు) పోటీలలో పాల్గొనడానికి అవకాశం లేదున్నారు.మరిన్ని వివరాలకు కో-ఆర్డినేటర్లుగా డైట్ అధ్యాపకులు శ్రీదేవి 9441228359, అసదుల్లా 9440084715 ను సంప్రదించగలరు అని తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-పీలేరు : అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణ కలెక్టర్ శ్రీధర్ చామకూరిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వారు కలెక్టర్‌ను రాయచోటిలోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేలతో సత్కరించారు. జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో తమకి చోటు కల్పించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కమిటీ సభ్యులు ఎస్‌సి, ఎస్‌టి ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయిలో పని చేసి, జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి ప్రజల పట్ల వివక్ష లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారని తెలిపారు.

14న జాతీయ లోక్ అదాలత్ : జడ్జి

ప్రజాశక్తి - కడప

జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ కోరారు. పూర్తి సమాచారం కోసం 08562-258622, 244622 నంబర్లకు ఫోన్ ద్వారా గాని, (kadapa.dcourts.gov.in), (dlsakdp@gmail.com) ఇమెయిల్ ద్వారా గాని సంప్రదించవచ్చునని తెలిపారు.

ఫుట్‌బాల్ పోటీలకు రిమ్స్ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కడప సిటీ

అంతర్ విశ్వవిద్యాలయాల ఫుట్‌బాల్ పోటీల్లో ఇద్దరు రిమ్స్ వైద్య విద్యార్థులు ఎంపికయ్యారని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ, వైస్ ప్రిన్సిపల్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం విద్యార్థులను వారు అభి నందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో రిమ్స్ విద్యా ర్థులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని తెలిపారు. విజయవాడలోని పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ జరిగిన ఎంపికల్లో వారు అత్యున్నత ప్రతిభ ప్రదర్శిం చారన్నారు. కృష్టీ.ఎ.మ్యాథ్యూ (2024 బ్యాచ్), అహ్మద్ షఇజ్ కురిక్కల్ (2003 బ్యాచ్) విద్యార్థులు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఫుట్బాల్ టీమ్‌లో స్థానం సంపా దించారన్నారు. తమ విద్యార్థులు సాధిస్తున్న విజయాలను అడిషనల్ డిఎంఇ అభినందించారని తెలిపారు. మరిన్ని విజయాలు పొందాలని ఆకాంక్షించారు

6న ఎంఎస్‌ఎంఇపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కడప

సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించే దిశగా ఈ నెల 6వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ఎంఎస్‌ఎంఇ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కెనరా బ్యాంక్ కడప రీజినల్ మేనేజర్ కె.మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప లోకల్ బ్యాంక్ శాఖ అధికారులు అందరూ వివిధ ఎంఎస్‌ఎంఇ రుణాల మీద అవగాహన కలిగిస్తారని తెలిపారు. కడప ప్రాంతంలో ఉండే పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైసిపి నాయకులతో 'సుగవాసి' మంతనాలు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

మండల పరిధిలోని చెల్లోపల్లి గ్రామంలో బుధవారం రాజంపేట నియోజకవర్గ నాయకులు సుగావాసి బాలసుబ్రమణ్యం మండల వైసిపి కన్వీనర్ సుబ్బారెడ్డి, మాధవరెడ్డి పిలుపుమేరకు గ్రామంలో పర్యటించారు. ఒంటిమిట్ట మండలంలో వైసిపికి అధిక ప్రాధాన్యత గ్రామమైన చర్లోపల్లి నాయకులతో కలిసి సుగవాసి పర్యటించడంపై మండలలో చర్చనీయంశంగా మారింది. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ విషయంపై చర్చింకుంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే కార్యకర్తలను సంప్రదించకుండా వైసిపి నాయకులు, కార్యకర్తలను సంప్రదించటం ఏంటని టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. సుగవాసి బాలసుబ్రమణ్యం తరచూ వైసిపి నాయకులు, కార్యకర్తలను కలవడంలో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదని టిడిపి శ్రేణులు పేర్కొంటున్నారు.



ఆహ్వాన పత్రికలను విద్యార్థులకు అందిస్తున్న వరదారెడ్డి

వినూత్నంగా తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని బిపి శేషయ్య సంస్కృత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు 7న జరిగే తల్లిదండ్రుల సమావేశాలకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వరదారెడ్డి ఆధ్వర్యంలో వినూత్నంగా ఆహ్వాన పత్రికలను విద్యార్థుల తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడివైపు ఒక అడుగు.. తల్లిదండ్రులతో ముచ్చట్లు అనే శీర్షికతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తల్లిదండ్రుల సమావేశానికి సన్నద్ధతలో భాగంగా ఆహ్వాన పత్రికలను అందించినట్లు పేర్కొన్నారు. ఇలా వినూత్న సృజనాత్మక ఆలోచనలు విద్యార్థి జ్ఞానాభివృద్ధికి అవసరమని అన్నారు. పిల్లలకు ప్రోత్సాహం అందిస్తే ఏ పనైనా సులువుగా నేర్చుకుంటారని పేర్కొన్నారు.

విష జ్వరంతో బాలిక మృతి

ప్రజాశక్తి-పుల్లంపేట

విష జ్వరంతో 15 నెలల బాలిక మృతి చెందిన సంఘటన మండలంలోని చెర్లోపల్లె అరుంధతివాడలో చోటు చేసుకుంది. మండలంలోని చెర్లోపల్లె అరుంధతివాడలో నివాసమున్న వెంకటేష్, సాయి తేజశ్రీల చిన్న కుమార్తె దేవాన్ని 15 రోజులుగా జ్వరంతో బాధపడుతుందని తెలిపారు. కడపలో ఒక ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి చూపిం చగా రక్తంలో ఇన్ఫెక్షన్ ఉందని వైద్యం అందించారని అన్నారు. అయినా జ్వరం తగ్గకపోవడంతో రాజంపేటలోని మరో ప్రయివేట్ ఆస్పత్రిలో చూపించినట్లు తెలిపారు. పరిస్థితి మెరుగు కాకపోవడంతో కడప రిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందిందని తెలిపారు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తమ కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకస ముద్రంలో మునిగిపోయారు.

అనారోగ్యంతో 7వ తరగతి విద్యార్థి..

వాల్మీకిపురం: అనారోగ్యంతో 7వ తరగతి విద్యార్థి మృతి చెందిన సంఘటన వాల్మీకిపురం పట్టణం ఫింగాణి ఫ్యాక్టరీ వద్ద చోటు చేసుకొంది. వివరాలు.. ఫింగాణి ఫ్యాక్టరీ ప్రాంతంలో నివాసం ఉంటున్న శేఖర్, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు ప్రభావ్ (12) స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న బిడ్డకు తల్లిదండ్రులు చికిత్సలు చేయించారు. మంగళవారం రాత్రి ప్రభావ్‌కు తలనొప్పి తీవ్రం కావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. మార్గమధ్యంలో ప్రభావ్ మృతి చెందాడు. బుధవారం ఉదయం ప్రభావ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక పివిసి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం సావిత్రి, ఉపా ధ్యాయులు ప్రభావ్ మృతదేహాన్ని సందర్శించి, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

ఎస్ఐగా నరసింహుడు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ములకలచెరువు



ములకలచెరువు ఎస్ఐగా నరసింహుడు బుధవారం ఉద్యోగ బాధ్య తలు చేపట్టారు. మొలకలచెరువు ఎస్ఐగా పని చేస్తున్న గాయత్రి బదిలీపై మదనపల్లికి వెళ్లడంతో పిటిఎం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న నరసింహుడు బదిలీపై ములకలచెరువు ఎస్ఐగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్నారు. మండలంలో ఎవరైనా గొడవలకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. పేకాట, కోడిపందెం తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రౌడీ షీటర్లు గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు.

రేపటి నుంచి రెవెన్యూ గ్రామ సదస్సులు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో ఈ నెల 6 నుంచి జనవరి 7వ తేదీ వరకు రెవెన్యూ గ్రామ సదస్సులు జరుగుతాయని తహశీల్దార్ హరికుమార్ తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నోడల్ అధికారిగాను, మదనపల్లి సబ్ కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్‌గా 22 గ్రామ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. 6న ఎద్దులవారిపల్లె, 7న కొట్టాల, 10న గోపి దిన్నె, 11న దిగువపాలెం, 12న గుండ్లపల్లె, 13న కోసివారిపల్లె, 17వ బాల్ రెడ్డిగారిపల్లె, 18న తంబళ్లపల్లి, 19న పరస తోపు, 20న ఎర్రసానిపల్లె, 24న పంచాలమర్రి, 26న గంగిరెడ్డి పల్లె,27నకొట్లపల్లి,28న రేణిమాకుల పల్లె, 31న కన్యమడుగు, జనవరి నెల 2వ తేదీన మర్రిమాకుల పల్లె, 3న కోటకొండ, 4న కుక్కరాజుపల్లె, 7న జుంజర పెంట గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. ప్రజలు, రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిం చుకోవాలన్నారు.

అనారోగ్యంగా ఉంటే రక్తపరీక్షలు చేయించాలి

ప్రజాశక్తి - చాపాడు

మండలంలో ఎక్కడైనా ప్రజలు అనారోగ్యంగా కనిపిస్తే వెంటనే రక్తపరీక్షలు చేయించాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులు, రిపోర్టులు, రిజిస్టర్‌లు, ప్రయోగశాల, మందుల గది, కాన్పుల గది, వైద్య సిబ్బంది ప్రగతి రిపోర్ట్సును పరిశీలించారు. అనంతరం లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రయిడే పాటించాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని ప్రజలకు సూచించాలన్నారు. 'దోమ పుట్టకూడదు.. కుట్టకూడదు' అనే నినాదాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు రాజేష్‌కుమార్, ఓబులేస్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఏ విధమైన అంటువ్యాధులు లేవని వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య, ఆశా నోడల్ అధికారి సుకన్య, సూప ర్‌వైజర్స్ సరస్వతి, బాబురెడ్డి, ప్రసాద్, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మ, వైద్య సిబ్బంది సునీత, అరుంధతి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే టిడిపి ధ్యేయం

ప్రజాశక్తి - ఖాజీపేట : గ్రామ పంచాయతీల అభివృద్ధే టిడిపి ధ్యేయమని స్థానిక ఎంపీటీసీ సభ్యులు డీఎస్ చంద్ర భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మేజర్ పంచాయితీ పరిధిలోని నందిపాడు గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. అభివృద్ధికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నందిపాడు టిడిపి నాయకులు వెంకటేశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

అనాథలకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి - ముద్దనూరు : సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో బుధవారం కోడిగాండ్లపల్లె సమీపంలో ఉన్న ఏసు కరుణాలయం అనాథా శ్రమంలో డాక్టర్ ఎమ్ఎస్ తేజ కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేశారు.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం నాగులపురిగట్టు డోర్ నెంబర్ 7/29 కాపురస్తులు షేక్ మెహ బూబ్ గారి భార్య నైన షేక్ షబానా అను నేను ఈ దినం నుండి షేక్ షబానా మెహ బూబ్ భర్త షేక్ మెహ బూబ్ గా పేరు మార్చుకొన్నాను.

అలంకారప్రాయంగా ఆర్ఓ ప్లాంట్

- విద్యార్థులకు తప్పని తాగునీటి కష్టాలు
- మరమ్మతులు చేయించాలని తల్లిదండ్రుల వినతి

ప్రజాశక్తి-రామపురం

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం నాడు-నేడు పథకం కింద పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు ఏర్పాటు చేసింది. మండలంలో లక్షలాది రూపా యలు ఖర్చు చేసి పేస్-1 కింద 15 పాఠశాలల్లో మినరల్ వాటర్ కోసం ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. మండలంలోని గాలగుండ్ల, ఓబులరెడ్డిగారిపల్లిలోని పాఠశా లలో మినహా 13 పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్‌లు మూల నప డ్డాయి. వాటి మరమ్మతులకు ఎవరూ చొరవ చూపకపోవడంతో విద్యా ర్థులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. వాటి నిర్వహణ సక్రమంగా లేక పాఠశాలలో అలంకారప్రాయంగా మిగిలాయని విద్యార్థుల తల్లి దండ్రులు పేర్కొంటున్నారు. ప్లాంట్ కోసం పాఠశాలలో ఒక తరగతి గదిని కేటాయిం చడం, గత ప్రభుత్వం సమయంలో యాప్ ద్వారా ఫోన్ చేస్తే నిర్వాహకులు వచ్చి మరమ్మతులు చేసేవారని, ఆరు నెలల నుంచి యాప్ పనిచేయక పోవడంతో ఆర్ఓ ప్లాంట్ల నిర్వహణ లేక పనిచేయడం లేదని విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు ఇంటి వద్ద నుంచే బాటిళ్లతో తాగునీరు తెచ్చుకోవలసిన దుస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయులు ఒకటి రెండు వాటర్ క్యాన్‌ల నీరు తెచ్చిపెట్టినా సరిపోవడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భోజనం చేసిన తర్వాత తాగునీటికి ఇబ్బంది తప్పడంలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొని పాఠశాలలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.



రామాపురంలోని ఎపి మోడల్ స్కూల్లో మరమ్మతులకు నోచని ఆర్ఓ ప్లాంట్

పశువులకు టీకాలు తప్పనిసరి : ఎడిఎ



గొర్రెలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ సత్యనారాయణ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

గొర్రెలు, మేకలను ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడు కోవడానికి టీకాలు తప్పనిసరిగా చేయించుకోవాలని మదనపల్లె పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కె.సత్యనారాయణ తెలిపారు. బుధ వారం నిమ్మనపల్లె మండలంలో పర్యటిస్తూ పశుసంవర్ధక శాఖ ద్వారా రాచవేటివారిపల్లె గొల్లపల్లిలో గొర్రెలు, మేకలకు వేస్తున్న పిపిఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని, పశు గణన కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉప సంచాలకులు డాక్టర్ కె.సత్యనారాయణకు మండలంలో జరుగుతున్న కార్యక్రమాలపై మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ పూర్తి వివరాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో గొర్రెలు, మేకలు ఎక్కువగా పారుడు వ్యాధి బారిన పడి మృతి చెందే అవకాశం ఉందన్నారు. పారుడు వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందు తుందని, ఈ వ్యాధిని నివారించడానికి వ్యాక్సినేషన్ ఒక్కటే మార్గమన్నారు. గొర్రెల పెంపకందారులు జీవాలకు టీకాలు చేయించుకొని వాటిని కాపాడు కోవాలని సూచించారు. అనంతరం రెడ్డివారిపల్లి పంచాయతీ ఎర్రాతి వారిపల్లెలో పశుగణనను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న బహువార్షిక పశుగ్రాస పెంప కం పథకం ఉపయోగాలను వివరించారు. ఈ పథకం కింద ప్రతి రైతు 10 సెంట్లు నుంచి 50 సెంట్లు వరకు బహువార్షిక పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చు అన్నారు. పశుగ్రాస పెంపకానికి రెండు సంవత్సరాలకు గాను కనిష్టంగా రూ.6,400ల నుంచి రూ.32 వేల వరకు లబ్ధి పొందవచ్చు అన్నారు. మరింత సమాచారం కోసం పశు వైద్య కేంద్రాలను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్, జెవిఐ ప్రతాప్, ఎల్ఎస్ఎ మునేంద్ర, పశు వైద్య సహాయకులు భూదేవి, శ్రీలత, పాడి రైతులు పాల్గొన్నారు.

రామాపురం: పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు గొర్రెల పెంపక దారులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ ఉపసం చాలకులు డి.మాలకొండయ్య రైతులకు సూచనలు చేశారు. మండలంలోని సరస్వతిపల్లి పంచాయతీ, రాచపల్లి పంచాయతీ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సరస్వతి పల్లి దళిత వాడలో ఇటీవల మృతి చెందిన ఒంగోలు జాతి ఆవుల దూడల యజమానులతో ఆయన మాట్లా డుతూ సీజన్ వ్యాధుల పట్ల పశువుల యజమానులు గొర్రెల పెంపకం దారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధి కారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పశువర్ధక శాఖ సిబ్బంది, పాడి రైతులు, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

వ్యాపారానికి స్థలం మంజూరు చేయండి

- కమిషనర్‌కు పూల వ్యాపారుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఆక్రమణలు తొలగింపు చర్యల్లో భాగంగా తాము ఏర్పాటు చేసుకున్న పూలకొట్టులను తామే ఖాళీ చేసుకోవడంతో ఉపాధి కోల్పోయామని, పట్టణంలో మాకు ఎక్కడైనా స్థలం కేటాయిస్తే వ్యాపారం చేసుకుని జీవనం చేసుకుంటామని పూల వ్యాపారులు బుధవారం మున్సిపల్ కమిషనర్ పల్లవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పట్టణంలోని రోటరీ క్లబ్ ఎదు రుగా సకాలంలో పన్నులు చెల్లించి ఎటువంటి ఇబ్బంది లేకుండా పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే వారమన్నారు. నగర పంచాయతీ ఏర్పాటయిన తర్వాత రోడ్ల విస్తరణలో భాగంగా నగర పంచాయతీ అధికారులు ఆక్రమణల తొలగింపులో భాగంగా రెండు వారాల క్రితం స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని కమి షనర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. వారి ఆదేశాల మేరకు తాము బొంకులను తీసివే శామని చెప్పారు. పూల వ్యాపారులైన మేము జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ దీనిపై చొరవ తీసుకొని మాకు మరో చోట స్థలం కేటాయిస్తే సకాలంలో పన్నులు చెల్లించి వ్యాపారం చేసుకుంటామని తెలి పారు. కమిషనర్‌సానుకూలంగా స్పందించి వ్యాపారం చేసుకు నేందుకు అనువైన స్థలా న్ని పరిశీలించి కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సావిత్రి, శ్రీనివాసులు, షఫీ, రవణమ్మ, ఆదెన్న, గౌరమ్మ, వెంకటాచలపతి, లక్ష్మీదేవి, భాగ్యమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న పూలవ్యాపారులు

రైతులు పంటల బీమా తప్పనిసరిగా చేసుకోవాలి



గాలివీడు : పొలం పిలుస్తోంది కార్యక్రమంలో డిఎఒ చంద్రానాయక్

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట బీమా నమోదు చేసుకోవాలని ఎఓ లీలాకుమారి తెలిపారు. బుధవారం మండంలోని చౌడ సముద్రం గ్రామం, ములకలచెరువు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన ఉలవ పంటను పరిశీలించారు. ఉలవ పంటను సాగుచేసిన రైతులకు తగు సలహాలు, సూచనలను అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు వేసుకున్న వేరుశనగ పంట ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేదన్నారు. రైతులు నిరాశ చెందారన్నారు. అయితే ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటగా సాగు చేసుకునేందుకు రైతులకు నాణ్యమైన ఉలవలను సబ్సిడీలో ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. పంట బీమా చేసుకోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగితే రైతులకు పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చౌడస ముద్రం సర్పంచ్ రాంబాబునాయుడు, రైతులు, వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, కృష్ణ పాల్గొన్నారు.

సబ్సిడీతో బిందు, తుంపర్ల సేద్య పరికరాలు

మదనపల్లె అర్బన్: రైతులకు 90 శాతం సబ్సిడీతో బిందు, తుంపర్ల సేద్య పరికరాలు అందిస్తున్నట్లు జిల్లా సూక్ష్మ సేద్య ధికారిణి లక్ష్మీప్రసన్న తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తవారిపల్లె పంచాయితీ, దుబ్బిగానిపల్లె వద్ద రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూజిల్లాకు 30 వేల హెక్టార్ల బిందు, తుంపర్ల సేద్యం లక్ష్యంగా ఉందన్నారు. అర్హులైన రైతులు 5ఎకరాల లోపు భూమి ఉంటే 90శాతం రాయితీ, 5 ఎకరాల పైన భూమి ఉన్న వారికి 70శాతం రాయితీతో పరికరాలు సరఫరా చేయడం జరుగుతుం దన్నారు. గతంలో సబ్సిడీతో పరికరాలు తీసుకున్నట్లయితే 7ఏళ్ల తరువాత మళ్ళీ రాయితీతో సరఫరా వర్తిస్తుందన్నారు. సబ్సిడీ పోను రైతులు చెల్లించాల్సిన నగదును నేరుగా పీడీ, ఎపిఎంఐపి, అన్నమయ్య పేరుమీద డిడిరూపంలో కానీ, అకౌంట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా పంపవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆర్ఎస్‌కె సిబ్బంది చంద్ర మౌళి, మానస,రైతులు పాల్గొన్నారు.

గాలివీడు: మండలంలోని పందికుంట గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రానాయక్ పాల్గొన్నారు. రైతులకు వేరుశనగ పంటలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, మెలుకువలు సూచించారు.మండలంలోని ప్రతి రైతు రబీ ఇ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచిం చడం సూచించారు. రైతులు వేరుశనగ, టమోటా పంటలకు క్రాప్ ఇన్సూరె న్స్ 15 తేదీలోగా , వరి పంటకు 30లోగా పంటల బీమా చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఓ వెంకటమోహన్ , లక్కిరెడ్డిపల్లె సహాయ సంచాలకులు మేష జయ రాణి, వ్యవసాయ అధికారి కె.గౌతమి, ఎఇఓ మనీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ అపర్ణ, పందికుంట గ్రామ రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న లీలాకుమారి

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ ఆర్‌డి సంజీవ్‌కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని పలు ప్రాంతాలను బుధవారం ఆయన సందర్శించారు. స్థానికులతో మాట్లాడారు. గోల్డన్ ప్లాజా, పుట్టపర్తి సర్కిల్ వద్దనున్న పాత తృప్తి బేకరి ప్రాంతం, కూరగాయ మార్కెట్ ప్రాం తాలను సందర్శించారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు అధికంగా ఉన్నా యని పలువురు అధికార పార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారుల దృష్టికి తెచ్చారు. 13వ వార్డు కౌనిలర్ ఇర్ఫాన్‌బాషా అధికారుల అలసత్వానికి నిరసనగా సమావేశ మందిరంలోనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక పరిస్థితుల తీవ్రత దృష్ట్యా గురువారం ఇక్కడే మకాం వేసి పరిస్థితలును ప్రత్యక్షంగా పరిశీలిం చనున్నట్లు సమాచారం. పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు టౌన్ ప్లానింగ్ అధికారిని గురువారం కలిసి అక్రమ నిర్మాణాల గురించి ఆధారాలతో వివరించనున్నట్లు తెలిసింది. టౌన్‌ప్లానింగ్ అధికారి పర్యటనలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో అటకెక్కిన విద్యా విధానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యావిధానాన్ని అటకెక్కించిందని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాదరెడ్డి విమర్శించారు. స్థానిక వైసిపి నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి ఇంట్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత జగనన్న హయాంలో రాష్ట్రంలో అక్షరాస్యత పెంచేందుకు పలు పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం ఆ విధానాలన్నిటినీ అటకెక్కించేసిందన్నారు. తల్లికివందనం పథకంలో ఎలాంటి సహాయం చేయలేదని తెలిపారు. దొరసానిపల్లి, రామాపురం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిం దన్నారు. నాసిరకం భోజనం పిల్లలకు పెడుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు మానుకొని అభివృద్ధి, సంక్షేమం పట్ల దృష్టి సారించాలని రాచమల్లు సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.లక్ష్మీదేవి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా జరుగుతున్న రైల్వే ఎన్నికలు

ప్రశాంతంగా రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు రైల్వే కేంద్రంలోని రైల్వే గ్రంథాలయంలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. 391మంది రైల్వే కార్మిక ఓటర్లు ఈ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గురు, శుక్రవారాల్లో కూడా ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు పోలింగ్ అధికారిగా మధుసూదన్ రావు, పోలింగ్ సూపరింటెండెంట్‌గా శివ లింగం, పోలింగ్ అసిస్టెంట్‌గా లక్ష్మి నారాయణ లు వ్యవహరించారు. ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఆర్‌పిఎఫ్, ఎఎస్ఐ భాస్క రరావు, స్థానిక ఎఎస్ఐ. శంకర్ నాయక్, జిఆర్‌పి పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 17 రైల్వే జోన్లలో జరిగే ఎన్నికలలో 5 కార్మిక సం ఘాలు పాల్గొంటున్నాయి. 35శాతం ఓట్లు వచ్చిన యూనియన్లకు గుర్తింపు లభించనుంది.



ఐసియును ప్రారంభిస్తున్న ముంతాజ్ అలీ

స్వాస్థ్య ఆస్పత్రిలో ఐసియు యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె పట్టణంలోని నక్కలదిన్నె వద్ద ఉన్న ది సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుపుతున్న స్వాస్థ్య చారిటబుల్ ఆస్పత్రిలో సత్సంగ్ ఫౌండేషన్ అధ్యక్షులు ముంతాజ్ ఆలీ బుధవారం ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు స్వాస్థ ఆస్పత్రిలో అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అనంతరం ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు సంబంధించిన విలువైన వైద్య పరికరాలను విరాళాలుగా అందజేసిన ఫస్ట్ సోర్స్ కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు. మదనపల్లి ప్రజలు స్వాస్థ్య ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీఎం ఫౌండేషన్ సెక్రటరీ మహేందర్, ట్రెజరర్ వెంకీ నటరాజన్, డాక్టర్ వెంకటరమణ, ఫస్ట్ సోర్స్ కంపెనీ ప్రతినిధులు శంకర, రాజన్ పాల్గొన్నారు.

విభిన్నప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వ పథకాలు వినియోగం చేసుకొని విభిన్నప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఇఓ నాగ స్వర్ణలత పేర్కొన్నారు. బుధవారం భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు స్వీట్లు, పండ్లతోపాటు ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2నాగరాజు, ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అధిక రేట్లను నియంత్రించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజల వినోదాన్ని ఆదాయం వనరుగా మార్చుకుంటూ ప్రజల జేబులకు చిల్లు పడే విధంగా వున్న అధిక టికెట్ల రేట్లను నియంత్రించాలని డివైఎఫ్ఐ నగర కన్వీనర్ విజయ్ కోరారు. బుధవారం కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కుటుంబ సమేతంగా వినోదం కోసం సిని మాలకు వస్తారని తెలిపారు. ప్రస్తుత రోజులలో రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. పుష్ప సినిమాకు టికెట్ల రెట్లు చూస్తే కళ్లు బయర్లు కమ్ముతున్నాయని పేర్కొన్నారు. బెనిఫిట్ షో,మొదటి రోజు షో పేరుతో రూ.1000 నుంచి మొదలుకుని ఆ పైన వేల రూపాయల వరకు టికెట్ల రెట్లు పెట్టారంటే ఏవిధంగా ప్రజలను దోచుకుంటున్నారో అర్థం అవుతుందన్నారు.

క్రైం కార్నర్



ప్రభుత్వాసుపత్రి వద్ద మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే చింతల

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి పట్టణ శివారు ప్రాంతంలో చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని కూరపర్తికి చెందిన సదాశివ రెడ్డి (53) మదనపల్లిలో నివాసముంటున్నట్లు తెలిపారు. సొంత పనుల నిమిత్తం మంగళవారం సదాశివరెడ్డి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వచ్చి పనులు ముగించుకొని తిరిగి వెళ్తుండగా మార్గమధ్యంలోని పట్టణ శివారు ప్రాంతం సమీపంలోని సబ్ జైల్ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సదాశివరెడ్డిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పీలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అలాగే పోస్టుమార్టం త్వరితిగతిన పూర్తి చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి..

ప్రజాశక్తి-రామాపురం

రాయచోటి-లక్కిరెడ్డిపల్లి రహదారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ చెందినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి తెలిపారు. లక్కిరెడ్డిపల్లి మండలం కాకుళరం మిద్దిగాడిపల్లి గ్రామా నికి చెందిన షేక్ మహబూబ్ బాషా, రామాపురం మండల పరిధిలోని రాయ చోటి-లక్కిరెడ్డిపల్లి రహదారిలోని ఉయ్యాలకుంట నారవ వద్ద రెండు బైక్‌లు ఢీకొని తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. గాయపడిన బాదితుడిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్సకోసం కడవరిమ్స్‌కు తరలించారని అన్నారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతిలో ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడని తెలిపారు.